

# కుసుమించని కావ్యం

పొదునూరి నరసింహమూర్తి

**ప్రియమైన రాజీ!**

'ప్రియమైన' అని సంబోధించడం నీకప్రియంగానే వుండవచ్చు. అయినా నీకూ తెలుసు-నేను విన్న ఇంకోలా పిలవలేనని!

**రాజీ! మనిషి జీవితంలో ఓటమి చవి చూపాకనే 'ఫిలసాఫికల్' గా మాట్లాడడం ప్రారంభిస్తాడని నువ్వేకదూ ఓ రోజన్నావు-** నిజమే. ఓటమి చేసిన గాయాల్నుంచి, ఆ బాధా వీచికల్నుంచి తప్పుకోవడానికి, లేదా తప్పించుకున్నట్లు నటించడానికి మనిషి ఫిలాసఫీని ఆశ్రయిస్తాడేమో! అయినా నేనీ వుత్తరం ఫిలాసాఫికల్‌గా రాయాలని ప్రయత్నించడం లేదు. నేనోడిపోయానని అనుకోవడంలేదు రాజీ! ఎందుకంటే అసలు నేనంటూ మిగిలితేగదా గెలుపూ, ఓటమీ!

ఈ వుత్తరం నీ చేతుల్లోపడే సమయానికి నువు భర్తను హాస్పిటల్‌కి పంపి విశ్రాంతిగా కూచుని పుట్టబోయే బాబుకో, పాపకో వూలుకోటు కుట్టుకుంటూ కూచుంటావు. రాత్రి మీ ఆయన చేసిన చిలిపిచేష్టల్ని తీయగా తల్చుకుంటూ 'పోస్ట్' అన్న కేక వినగానే, మామూలుగా మీ నాన్న దగ్గర్నుంచో, వైజాగ్‌లో వున్న మీ బాసమ్



ఫ్రెండ్ విజయనుంచో లెటర్ ... వుంటుందని అనుకుంటూ లేస్తావు - ... ఎక్కడో యిక్కడ నీరవనిశీథిలో ... తున్న, తెల్లని నాలుగ్గోడల మధ్య ... తున్న 'ఒకనాటిప్రాణం' దగ్గర్నుండి ... పెక్ట్ చేయవు..కదూ!

నిజంగా జీవితం ఎంత విచిత్రమైనది రా... కాకపోతే చిన్నప్పుడు తడి యిసక గుప్పి... నిండా తవ్వుకొని, బట్టల్నిండా పోసుకుం... మనం కట్టుకున్న ఆశల సౌధాలేవీ? ... గూళ్ళతోబాటు తడియారని యిసక ... ఎదిగీ ఎదగని వూహల్తో భవిష్యత్తు గురి... ఎన్ని అందమైన కలల యిళ్ళు నిర్మించా... అదేవిటో యిసకలో మనమెప్పుడు కా... పెద్ద యిళ్ళు కట్టుకో బోయినా కూలిపోయే... కదూ. అప్పుడు నేను..అంతవరకు ను... చిట్టి చేతుల్తో తడి యిసక అందిస్తుం... వోపిగ్గా, ఏకాగ్రతతో చిరు చెమటతోవా... తడుస్తున్నా పట్టించుకోకుండా కట్టిన యి... కూలిపోయినందుకు కళ్ళలో గిఱ్ఱున నీ... తిరిగి ఏడిస్తే 'ఛ ఛ పిచ్చి మధూ! ఆ... పిల్లలా ఏడుస్తావెందుకు. అసలు మన... తప్పు. యిసకతో యిళ్లు కడితే పునా... వుంటుందా? ఇసకతో యిళ్లు నిలవ... తెలుసా.' అని యిసక చేతుల్ని తెల్ల... ఫ్రాకుకి తుడిచి నా కన్నీరు తుడిచేదాని... గుర్తుందా? నిజం రాజీ..యిప్పుడనిపిస్తోంది. నువ్వెంత 'ఫోర్‌సైట్'తో అక్యురేట్‌గా చెప్పావీ మాట అని. నా పిచ్చిగాని ఇసకలో భవంతులెలా నిలుస్తాయి. రియల్లీ ఐ మస్ట్ కంగ్రాట్యులేట్ యు......ఆ ఒక్క చిన్న మాటలో ఎంత గుంభనగా జీవిత సత్యాన్ని చెప్పావు రాజీ!

ఆ ఏరు యింకా పారుతూనే వుంటుంది. అప్పుడప్పుడే పైటవేయడం నేర్చుకున్న కన్నెపిల్లలా వయ్యారంగా .... స్వచ్ఛంగా, నిర్మలంగా — చిలిపి వూహల్లాంటి చేప పిల్లల్ని హృదయంలో దాచుకుని - ... ఒక్కటే తేడా. ఇప్పుడా ఏటిపాయకి తన చిన్ననాటి నేస్తాలయిన మనమిద్దరం లేము. అయినా ఆ లోటు ఏరు గుర్తించిందంటావా రాజీ. అదలా సాగుతూనే వుంటుంది.

....ఎన్నెన్ని సాయంత్రాలు, ఆ ఇసకలో చల్లని ఏరు తల్లిలా చిరునవ్వుల సాయం త్రపు మెరుపుల్తో నిశ్శబ్దంగా పారుతుంటే, తలక్రింద చేయిపెట్టుకొని చుట్టూ పరుచు కున్న ప్రకృతిని, పికాసో వూహక్కూడా అందని కలర్ కాంబినేషన్స్‌తో క్షణక్షణం హొయలు చిలకించే ఆకాశాన్ని, దప్పిగొన్న బాలుడు నీటికోసం ఆబగా వంగినట్లు దూరంగా ఏటి నీటిలోకి వంగుతున్న సాయం త్రపు సూర్యుడ్ని తదేకంగా చూసేవాళ్ళం.... ఓహ్ రాజీ! ఆ లాండ్‌స్కేప్ యెంత అద్భుతం....దాన్ని సజీవంగా చూడడం ఎంత అరుదైన అనుభవం? అదే నువు ప్రక్కన వుండగా....యం. యఫ్. హుస్సేన్, పి.టి. రెడ్డి లాటి వాళ్ళయితే ఆ ప్రకృతిని, అందులో లీనమయిన మనల్ని కాన్వాస్‌పై బంధించే వారేమో! ఆ రోజులు తల్చుకుంటే రాజీ! తియ్యతియ్యని కొబ్బరి నీళ్ళు త్రాగిన అనుభూతి...


అన్నట్టు రాజీ! కొబ్బరి నీళ్ళంటే గుర్తొచ్చింది చిన్నప్పుడు మనం చేసిన ఘన కార్యం. నీకు కొబ్బరిబొండాలంటే ఎంతి ష్టమో నాకింకా గుర్తుంది. ఇప్పుడూ అంతేనా! ఆ రోజు బాగా గుర్తు. మనం మా చిన్నాన్న కొబ్బరితోటకు వెళ్లాం. కొబ్బరి బొండాలు కొట్టి యిచ్చేందుకు అక్కడెవరూ లేరు. దూరంగా తోటకు నీళ్ళు కడుతున్నారు. నిరాశగా నీ ముఖం వాడిపోవడం నా కిష్టం లేదు. గుర్తుందా రాజీ! నేను బొండా కొట్టివ్వ బోయి అలవాటు లేక చెయ్యిమీద గాయం చేసుకున్నాను. రక్తం....ఎర్రటి చిక్కటి రక్తం చివ్వున చిమ్మింది. అప్పుడు నువ్వు 'దేవదాసు'లో పారూలాగ కొంగు చింపలేదు గాని (అప్పుడు నువు వోణీలేస్తే గద.... పరికిణీ వయసే) నీ చిన్న కర్చీఫ్‌తో (దాన్ని తల్చుకుంటే నాకింకా నవ్వొస్తుంటుంది. మరీ అంత చిన్న కర్చీఫ్ యెందుకమ్మా అని నిన్నెడిపించేవాణ్ని. దానిమీద నువు వాకే ఒక్క గులాబిని చాలా ఓపిగ్గా ఎంబ్రాయిడరీ చేసుకున్నావు పాపం .... చెప్పద్దూ-చాలా అందంగానే వుండేదది) కట్టుకట్టి, భయంతో చెమటలు పట్టిన నా ముఖాన్ని నీ వాళ్ళో పెట్టుకొని వోదార్చావు. గుర్తుందా రాజీ! 'నాకోసం గాయం చేసుకున్నా'డనే భావంతో బాధతో నువ్వెంత సుడులు తిరిగావో.... అల్చిప్పల్లాంటి నీ కళ్ళనిండా నీరు....అంత బాధలోనూ నువ్వేడవొద్దనే ప్రద్దేశంతో 'నాకేం కాలేదు రాజీ' అంటూ నేన్నవ్వ లేదూ! అప్పుడు నువ్వు వొంగి నా ముఖం లోకి చూసిన చూపు యిప్పటికీ నా మనసులో వసివాడకుండా ప్రింటయి వుంది. ఎంత దయగా, ఎంత వోదార్పుగా, ఎంత సూధింగ్‌గా 'నేన్నీకున్నాను' అని అభయ మిచ్చే దేవతలా ఆ ఒక్క చూపుతో ఎన్నెన్ని శబల భావాల్ని ప్రతిఫలింపజేశావు. నిజంగా ఆ క్షణంలో నీ ఫీలింగ్స్ పెట్రోల్ ఫోడ్కిన్ 'ది మదర్' చిత్రంలో కూడా చూళ్ళేక పోయాను.

ఏం రాజీ! యిదంతా 'బోర్'గా వుందా నీకు. అయినా తప్పదు రాజీ! ప్రశాంతంగా సాగే నీ దైనందిన జీవనప్రవాహంలో యీ వొక్కరోజు కొద్దిసమయాన్ని బాధాసర్ప దష్టుడి కోసం కేటాయించు.....మళ్ళీ మళ్ళీ నిన్నేమీ నా 'సొద'తో బాధించను.

నన్నిక్కడ కొన్ని ప్రశ్నలడగనీ! క్షేమ సమాచారా లడగకుండానే లెటర్‌నిండా ఏదో పంపాడని అనుకోకు. నాకు తెలుసు. నువ్వె ప్పుడూ క్షేమంగానే వుంటావని....వుండగల వని. ఇంత నిశ్చయంగా ఎలా చెప్పగలవని

అడక్క .... అదంతే! నాకు క్లెయిర్ వాయిన్స్' మాత్రం లేదు. ఇక న గురించి చెప్పుకునేందు కేముంది గనక....ఒ రకంగా నేనూ 'క్షేమంగానే' వున్నాను. నాన్న నాకిక్కడ చాలా 'ఏర్పాట్లే' చేయిం డుగా..

అయినా యిదేమిటి! ఏదో డుగుదా మనుకొని ఏదో చెప్పేస్తున్నాను. రోజూ వీణ సాధన చేయడం మానలేదు న. నీ వీణా విన్నవాళ్ళి వివేందుకు మన నాటిన 'బొడ్డుమల్లి' కిటికీ ప్రక్కన లేదనుక ంటాను. పాపం అదీ అక్కడ పూళ్ళో దిగుల నిట్టూరుస్తూ వుంటుంది. కొత్త రాగా వయినా సాధన చేశావా! తీగలు మళ్ళీ తెగ వుకదా! ఆరోజు నా కింకా గుర్తు....నువ్వు తెగిన తీగల్ని మరిచేయమని నన్ను రిక్వెస్ చేశావు. అప్పుడు మనిద్దరికీ సమ్మర్ వెకే న్స్.... యూనివర్శిటీ రీవోపెనింగ్‌కి యిం కొద్ది రోజులుంది. వేమ బెట్టుచేశాను... ందుకో విన్నేడిపించా లనిపించింది. వొక రోజున సాధన చెయకపోతే నువ్వెంత ల్లల్లాడు తావో నాకు తెలుసు....నువ్వెంతగా బతి మాలావు—ఏడ్చావు—అప్పుడు ముఖం రోషంతో యెర్రబారి, కన్నీళ్ళల తడిసి, ఎంత హృద్యంగా వుందనీ! నేనెం పాపిష్టి వాణ్ణో. నీ బాధ తెలిసే నిన్నేడి ంచాను (ఇప్పు డనుకుంటున్నాగా). ఏడిపి సీ, ఏడి పించి అప్పుడు 'సరేనని' కొత్తతీగ వేయ బోతే నన్ను విసిరికొట్టావు. అబ్బ! యెంత కోపమో అమ్మాయికి—అయినా నూరు ళ్ళంటావా! అప్పుడు నేను ఆ కొ తీగలు అమర్చిన వీణతెచ్చి నీ వాళ్ళో వుం ను— మత్తే లోకపు అంచుల్లో వున్నా ....నే నడగకుండానే ఆ తీగల్ని మీటావు. కొత్త తీగల్లోంచి సరికొత్తగా జనించిన, నించిన రాగాలు గుండె లోతుల్ని సూటిగా కాయి. ఎంతసేపో ఆ ఆలాపన....ఆ సాధ ...అది ఆనందభైరవో, ముఖారో, శివరంజ ో, శంకరాభరణమో నాకు తెలియదు. సంగీత పరిజ్ఞానం నాకులేదు. కాని ఆ నిశ ప్రకృతిలో, వన్నని పొడవాటి నాజూక న వేళ్ళ తీగల హృదయాల్ని లలితంగా మీ తుంటే ప్రకృతంతా నాదమైనట్లు వింతయి! లోతు అయిన అస్పష్టమయిన 'యిదీ' చెప్ప రాని, చెప్పలేని అనుభూతి....అల యెంత సేపున్నామో కిటికీకి యివలి ప్రక్క నేనూ, అవల మనం నాటిన మల్లి....ఆ రా లు నా కన్నా ఎక్కువగా దానికే తెలిసి వు టాయి.




మల్లిపూలతలలూపుతూ ఎంతసుతారంగాఆమో దించిందనీ....రిటైర్డు లెఫ్టినెంట్ కల్నల్, మీ నాన్న, ఈవెనింగ్ వాక్‌నుంచి వస్తున్న అడుగుల సవ్వడి వినబడేవరకూ ఆ గాన ఝరీ అలా గట్లెరక్కుండా ప్రవహించింది కదూ.


ఇక్కడ నాకూ వినబడుతుంటాయి.... క్రమం తప్పకుండా రౌండ్సుకి వచ్చే డాక్టర్ల బూట్ల చప్పుడూ, గూర్ఖాల కర్కశమైన అదిలింపులూ, నర్సుల ఛీత్కారాలు, అప్పడప్పుడు దెబ్బలూ. ఎన్నని చెప్పను రాజీ యిక్కడి సౌకర్యాలు!

మన వూళ్ళో కనిపించినట్లు కిటికీలోంచి చూస్తే ఏటిపాయ నీటి మిలమిలలు కనిపించవు. గుర్తు తెలియని అడవి పూలచెట్లు గుసగుసలు వినిపించవు. కేవలం....పొడవాటి లాఠీలతో తిరగాడే గూర్ఖాల పదవిన్యాసాలూ, 'మెటీరియలిస్టు వరల్డు'కి ప్రతినిధిగా అనుక్షణం నన్ను వేధించే 'బార్బ్‌డ్ వైర్ ఫెన్సింక్' నాచుట్టూ కాపలా....నా హృదయాన్ని....శరీరంతోబాటు బంధించారు రాజీ! బంధించారు.

రాజీ! ఒకొక్కప్పుడు చిలిపిగా అన్న మాటలే ఎంత చిత్రంగా నిజమౌతాయి! కాకపోతే....నీకు గుర్తుందనుకుంటాను. సెలవుల్లో వోసారి నేను సాయంకాలం సేదదీర్చే ఏటి యిసుకలో పడుకుని, తిలక్, శేషేంద్ర కవితా రసధునిలో పడి కొట్టుకుపోతున్నాను. నువ్వెప్పుడొచ్చావో తెలియదు.. బరువెక్కిన కనురెప్పలెత్తి చూస్తే యెదురుగా తదేకంగా నన్నే చూస్తున్న నువ్వు....ఆరోజు నువ్వెంత బావున్నావనీ ...అది రక్తాన్ని వేడెక్కించే అందంకాదు - హృదయాన్ని స్పందింపజేసే అందం. తెల్లని చీరలో ఏంజెల్లాగ, 'రెబెకా' లాగ, వీనస్‌లాగ నాముందు నిల్చున్నావు. ఆ స్వచ్ఛ ధవళిమ నాకింకా గుర్తుంది. కనులకు కట్టినట్లే వుంది. అప్పుడు నిన్నుచూసి నేనే విధంగా వర్ణించానో ఆ వ్యక్తావ్యక్త క్షణాల్లో నాకు గుర్తులేదు కాని, నువు మాత్రం అంతా విని 'అబ్బాయికి పైత్యం ముదురు తున్నట్లుంది. ఇంకా స్త దోసెక్కువయితే ఎర్రగడ్డ హాస్పిటల్‌కి పంపించాల్సి వస్తుంది' అని అన్నావు స్నిగ్ధంగా నవ్వుతూ. నేనపుడు పట్టించుకోలేదు గాని....చూశావా! నీ చూపులకులాగే, నీ మాటలకు కూడా ఎంత శక్తుందో!

నాకింకా ఆశ్చర్యంగానే వుంది. నాటి సాయంత్రపు సంఘటన! అన్ని సాయంత్రాలూ ఆనందంగా, ఆహ్లాదంగా గడవాలనే మనం కోరుకుంటాం. కానీ కోరుకున్నవన్నీ జరగవుకదా. ఎందుకో నాడు జరిగిందంతా నీకు చెప్పాలని వుంది. నీకిష్టం లేపోయినా సరే.

అప్పుడు నేను మామూలుగానే పరీక్షలు వ్రాసి హైదరాబాదునుంచి వచ్చాను. నువ్వింకా వరంగల్‌నుండి రాలేదు. నీ ఎగ్జామ్స్ కాస్త లేట్‌గా ప్రారంభమయ్యాయి. అప్పుడే జీవితంలో దెబ్బలు తగలడం ఆరంభమయింది. రాజీ! అంతవరకూ చదువుకోడం, కలలు కనడము, భావాంబర వీధుల్లో రమ్య హర్మ్యాలు నిర్మించడంలో మునిగియున్న నేను వొక్కసారిగా నా 'నిషిద్ధ ప్రపంచం'లోంచి బలవంతంగా క్రిందికి లాగబడ్డాను. వూళ్లో పొలాలన్నీ అమ్మి ఒక్క యిల్లు మాత్రమే వుంచి,




సిటీలో 'షేర్లు'కొన్న నాన్న ఒక్కసా గా
విపరీతమైన నష్టం రావడంతో, అప్ప ు
పూడ్చేందుకు, షేర్లతోబాటు వున్న ఇ ల్లు
కూడా అమ్మేయవలసి వచ్చింది. (ఆ కొ న్న
వాళ్ళు దయతలచి ఒకనెల గడువిచ్చారు ఖా శీ
చేయడానికి) ఎంతో 'హైస్పిరిట్స్'తో ఎ ప్పు
ఇంటికి వచ్చేసరికి జరిగిందది. అమ్మ డి
చిన్నప్పట్నించే కరువయింది. దిగుల తో
నాన్న నేను యింటికివచ్చిన కొద్ది రోజుల్లో నే
పోయారు. అప్పటి నా మనస్థితి నీకెలా వ
రించను రాజీ! నాన్నను దహనంచేసి వ ట
రిగా ఏటివొడ్డున కూచుని మోకాళ్ళమధ్య ల
పెట్టుకొని నిశ్శబ్దంగా యెన్నిసార్లు ఏడ్చా .
అప్పుడప్పుడు యేటి అలలు దయత వి
'ఫూరుకో' అన్నట్టు సానుభూతిగా నన్ను కి
వోదార్చేవి—నువ్వెప్పుడొస్తావా, నీ వొ ళ్ళో
తల పెట్టుకొని కరువుతీరా యేడవాలని ం
చేది. ఆ నిశ్శబ్దాన్ని, ఆ మౌన విషాద న్ని
నేనెలా భరించానో రాజీ! దుర్బల హ ద
యుణ్ని నేను, అంత విషాదాన్నీ గు ండె
లోతుల్లో బలవంతంగా యెలా తొక్కిపట్టా నో
నాకే ఆశ్చర్యం. ఎంత బాధపడినా కు
మాత్రం తెలియజేయ దల్చుకోలేదు. ఎలా గా
యెగ్జామ్స్ వ్రాసి వస్తావుకదా. డిస్టర్బ్ చే సు
గూడదనుకున్నాను. నేనప్పుడు దుఃఖం తో
గమనించలేదుగాని, అంతవరకూ యెం తో
క్లోజ్‌గావున్న కల్నల్ మామయ్య కూ గా
అంటీ అంటనట్టుగా వుండడం ప్రారం ం
చాడు.

నేనా సాయంత్రం మీ యింటికి వెళ్లా .
సైపు తాగుతూ దీర్ఘంగా ఆలోచిస్తున్నా సు
మీ నాన్న. 'రాజీ రాలేదా మావయ్యా' (అ త
వరకూ నేను మామయ్య అనే పిలిచేవా .
కేవలం ఫామిలీ ఫ్రెండ్సే అయినా ఆ ఆ సు
బంధం అలాగుండేది) అని అడిగాను. –

'వుహుం' అని ముక్తసరిగా వచ్చింది సమాధానం. వెంటనే 'మధూ ....ఇకనుంచీ నన్ను మామయ్యా అని పిలవకు' అని గంభీరంగా అన్నాడు. నే నాశ్చర్యపోయాను. షాక్ నిజంగా-ఆవేశం తొక్కిపట్టి ఎందుకన్నాను. 'ఎందుకంటే యిక నువ్వు రాజీని మర్చిపోవాలి గనక' గొంతులో యే ఫీలింగ్స్ లేకుండా, ఎటో చూస్తూ చెప్పాడుకల్నల్ మామయ్య. నా కర్థమయింది — అంతా అర్థమయింది. 'ఇది అన్యాయం మామయ్యా' అంటూ రోదించాను., అర్థించాను. కరగ లేదు, యెంతయినా మీ నాన్న కల్నల్ కదూ. వియ్యమైనా, కయ్యమైనా చేసేముందు యెదుటి పక్షం బలాన్ని అంచనా వేయడం రివాజు. నే నిప్పుడు అర్థహీనుణ్ణి, అర్భకుణ్ణి. ఏ మాత్రం 'స్పెషాలిటీ'లేని లక్షలాది పట్టభద్రుల్లో వొకణ్ని. లోకం దృష్టిలో నేనెంత మాత్రం 'మంచివరుణ్ణి' కాదు. అదీ రాజీ! ఆ తరువాత నాకేమయిందో తెలియదు. కాస్త బాహ్యస్మృతి కలిగేటప్పటికి యిచ్చట వున్నాను. నే నిప్పుడు పిచ్చివాణ్నట. మీ నాన్నను చంప ప్రయత్నించానుట. నాకు పిచ్చెత్తిందట. ల్యూనెటిక్ — ల్యూనెటిక్ — అయామ్ ల్యూనెటిక్ రాజీ! . నేనిప్పుడు మీ దృష్టిలో మామూలు మనిషినికాదు - నన్నూ, నా ఆశల్ని పకడ్బందిగా బంధించారులే ... యెంతయినా రిటైర్డు కల్నల్ కదా!

నా కింకా గుర్తుంది రాజీ! నన్ను చూడటానికి హాస్పిటల్‌కి వచ్చినరోజు—నువు కేవలంరెండేనిముషాలున్నావు.(ఎక్కువుంటే పిచ్చివాడేం చేస్తాడో అని భయమా!) కాస్త దూరంగా నిల్చొని జాలిగా నాకేసి చూశావు. పల్చటి నీటి పొరకూడా నీ కంటిలో కనిపించింది. అప్పుడు నా వేదన నెలా చెప్పను. పరుగెత్తుకొచ్చి నీ వొడిలో వాలుదామని, నేను పిచ్చివాణ్ణి కాదని చెప్పాలని, ప్రయత్నం... కాని నాచుట్టూ కటకటాలు — చేతులకు, సంకెళ్ళు. ఓహ్ రాజీ! నువ్వు వచ్చి నన్ను దీనావస్థలోవున్న ఓ అనామకుణ్ణి చూసినట్లుగా చూసి వెళ్ళావు. ఎంత మారావు రాజీ! నీకు 'రాజీ' అని పేరు అద్భుతం.

పోన్లే. అందరి బతుకులూ వొకలాగా గడవవు. అలా కోరుకోవడంకూడా అవివేకమేమో. నేనిచ్చట ఈ స్థితిలో వున్నందుకు నా కెవరిమీదా కోపంలేదు. ఆఖరికి కల్నల్ మామయ్యతో సహా. అసలెందుకు కోపం తెచ్చుకోవాలి.

అబ్బ! చెయ్యి విపరీతమయిన నొప్పిగా వుంది. రాయడానికి శక్తి రావడంలేదు— మొన్న ఫెన్సింగ్ దూకబోయి విపరీతమైన దెబ్బలు తగిలించుకున్నాను. ముఖానికి పట్టీలు చేతికి ప్లాస్టర్, భలేగా వున్నాన్లే నేనిప్పుడు.

అయినా రాజీ! నా జీవితంలో మాత్రం వెన్నెల లేదంటావా? నేను మనసారా ఆనందించిన క్షణాలు కొన్నయినా రాలేదంటావా? ఉహుం! వున్నాయి. ఎన్నో స్మృతులు. మనం కలిసి అనుభవించిన క్షణాలు—అనుభూతులు-క్షణంలో సగం చాలదూ. గుర్తు తెలియని రంగు రంగుల పూలుతెచ్చి నీ పొడవాటి ధమ్మిల్లంలో తురిమినప్పుడు, నువు దయగా ప్రసాదించిన చిర్నవ్వూ, యెవరూ అడుగిడని పరుచుకున్న శాద్వలాలపై నువు వయ్యారంగా నడచినప్పటి సన్నని సవ్వడీ... ఎండిన ఆకులపై పరిగెత్తినప్పుడు గుండె లోతుల్లో మార్మోగిన శబ్దాలు, వీనినే పదాల్లో బంధించగలం రాజీ! ఏ భాషలో అభివ్యక్తం చేయగలం? ఇవి చాలవా రాజీ మనిషికి.

రాజీ! నా కిప్పుడు కొన్ని కోరికలున్నాయి. అసాధ్యమే అనుకో, మనం తిరిగిన ఆ ఏటి వంకలో, ఆ చిరువనాల్లో మళ్ళీ తిరగాలనీ,

గుప్పిళ్ళతో తడి యిసుక బట్టల్నిండా పోస
వాలనీ, పిచికగూళ్ళు కట్టాలనీ, పూల
యేరితెచ్చి నీ ముందు కుప్పగాపోసి న
నవ్వితే అనిమిష నేత్రుణ్నయి చూస్తూ
పోవాలనీ, ఆ పొద్దుటి యేటిగట్టున
వెత్తి పరువెత్తి అలసిపోయి దోసిళ్ళతో
నీరు తాగాలనీ, తిలక్‌నీ, దేవులపల్లినీ,
వాలనీ....యింకా యిలాటివే చాలావున్నా
సుమా. నవ్వుతున్నావా రాజీ! పిచ్చి కో
లని....చిన్నపిల్లల కోరికలవి....నాకు తెల
రాజీ ఆఖరి అంకంలోవున్న నాటకంల
విషాద పాత్రధారిలాటి వాణ్ణి నేను ఇప్పు
నా కివన్నీ యెలా తీరుతాయి. మరి కాసేప
తెర వాలుతుంది.

త్వరలో నీ బర్త్‌డే కదూ! ప్రజెంటే
యేమీ పంపలేను. అన్నట్లు వాదొక చి
కోరిక. తీర్చగలవా రాజీ! రెండేళ్ళ క్రి
నీ పుట్టినరోజున నాకూ, నీకూ యిష్టమ
ప్రీతిష్‌నంది 'లోవ్‌సాంగ్ స్ట్రీట్' బుక్
పాటు యల్. పి. కూడా ప్రజెంట్ చేశ
చూడు. మల్లికాసారాభాయ్ ప్రీతిష్ గొ
లవి ఆరోజు, నీ బర్త్‌డే రోజు, లోవాం
మంద్రంగా మ్రోగుతుంటే మనం ఎదు
రుగా కూర్చుని వినలేదూ. ఆ మృదువైన
భావాలకు నీ కళ్ళలో మెరుపుల్నిచూసి నే
నెంతగా మురిసిపోయానో! ప్లీజ్ రాజీ! ఆ
యల్. పి. మళ్ళీ ఒక్కసారి వినిపించవూ.
దూరానవున్న నేనెలా వినగలనని విస్తుపోకు.
ఈ లెటర్‌లో వున్నవి అక్షరాలుకాదు. ప్రతి
అక్షరంలోనూ చిలికిన నా గుండెవుంది ...
విన్పిస్తావు కదూ.

నన్ను క్షమించు రాజీ! ప్రశాంత జలధి
లాటి నీ జీవితంలో ఈ ఉత్తరంతో గత
స్మృతుల తుఫాను రేపినందుకు మన్నించు.
ఒకే వొకసారి జీవితంలో నన్ను క్షమించ
మని అడుగుతున్నాను. ఈ ఉత్తరం రాయక
పోతే నన్ను నేనూ క్షమించుకోలేను. వొక్క
మాట - చదివి. దీన్నీ, దీనితోబాటు నా
స్మృతినీ, అనుభూతుల్నీ, అంతా సమాధి
చెయ్యి. ఇది 'పిచ్చిమధు'గా చెప్పడంలేదు.
నీ చిననాటి నేస్తంగా ఆజ్ఞాపిస్తున్నాను.

వెల్ రాజీ! ఎప్పుడో వొక అవ్యక్త
క్షణాన యిరువురి మధ్య ప్రేమబీజం పడు
తుంది. పరిస్థితులు అనవుగావుంటే యేపు
గానే యెదుగుతుంది. మొగ్గ తొడుగుతుంది.
కుసుమిస్తుంది. కాని ప్రతి 'స్టేజి'కి మధ్య
యెన్నో అడ్డంకులు....యెన్నో తుఫానులు.
ప్రతి మొగ్గా కుసుమించదు రాజీ! కొన్ని
మొగ్గలుగానే రాలక తప్పదు. ప్రతి ప్రేమా
కుసుమిస్తే లోకంలో ఎన్నెన్ని దివ్యకావ్యాలు!
కదూ రాజీ!

'ప్రొలాగ్' లాగే 'ఎపిలాగ్' కూడా వుండ
డము కొన్ని పరిస్థితుల్లో తప్పనిసరి. నేను
వోడిపోయానని అనుకోవడంలేదు రాజీ! నే
నంటూ మిగిలితే గదా గెలుపూ, వోటమీ!

అక్షరాలు అలుక్కుపోయి నట్లున్నాయి
కదూ. కొన్నిచోట్ల చెరిగిపోయాయికూడా—
యేం చెయ్యను. యెంత ఆపుకుందామన్నా
వెధవ కన్నీరు ఆగడంలేదు. శ్రమ అనుకోక
కాస్త వోపిగ్గా చదువుకుంటావుకదూ.

నేను నిన్నాశీర్వదించలేను. తిలక్‌నే
ఆశ్రయిస్తాను. నీ జీవితం 'వెన్నెల్లో ఆడు
కునే అందమయిన ఆడపిల్ల' లాగే సదా
వుండాలని కోరుకుంటూ నేనిక సెలవు తీసు
కుంటాను—గుడ్‌బై రాజీ!

—పిచ్చి మధు.

★


అన్ని రకముల
ప్రింటింగు పేపర్లు
బోర్డులు
కాలికో క్లాత్
మరియు
ప్రింటింగ్ ఇంకులు
సరసమైన ధరలకు దొరుకు చోటు

LIBERTY PAPER STORES

35, ANDERSON STREET,

MADRAS-600 001.

Phone : 39729